క్లుప్తంగా

ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు ఘన సన్మానం



ఎమ్మెల్యే అన్నాను సన్మానిస్తున్న ప్రసాద్ తదితరులు

మార్కాపురంటౌన్: గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబును మార్కాపురం పట్టణంలోని ఆయన నివాసంలో శుక్రవారం ప్రముఖ పారిశ్రామికవేత్త తాళ్లపల్లి ప్రసాద్, రెస్టారెంట్ అధినేతలు కె.మధు, గొంట్ల కృష్ణ, నటరాజ్ ప్రసాద్ తదితరులు కలిసి ఘనంగా సన్మానించారు. మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్తగా నియమితులైన సందర్భంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శివ ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ వేగవంతం చేయాలి

కంభం: గ్రామ సచివాలయాల్లో జరుగుతున్న జగనన్న కాలనీల గృహ లబ్ధిదారుల ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని రిజిస్ట్రేషన్‌ల శాఖ డీఐజీ వి.పుష్పలత అన్నారు. శుక్రవారం కంభం -1 సచివాలయం పరిధిలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. సబ్‌రిజిస్ట్రార్ బి. చింపిరయ్యబాబు, కార్యదర్శి బ్రహ్మయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణానికి భూమిపూజ

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలోని 27వ బ్లాక్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సహకారంతో నూతనంగా మంజూరైన సీసీ రోడ్డు, డ్రైనేజీకి కౌన్సిలర్ కశ్శెట్టి నగేష్ శుక్రవారం భూమిపూజ చేశారు. సుమారు రూ.10 లక్షలతో విజయ టాకీస్ ప్రాంతంలో నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు డి.వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని కూలిన విద్యుత్ స్తంభం

కంభం: జొన్నసొప్పతో వెళ్తున్న ట్రాక్టర్ తగిలి విద్యుత్ స్తంభం విరిగిన సంఘటన శుక్రవారం ఉదయం జరిగింది. రావిపాడు వైపు నుంచి కందులాపురానికి చొప్ప లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ మస్తాన్‌స్వామి కొండ సమీపంలో రోడ్డుకు ఆనుకొని ఉన్న విద్యుత్ స్తంభానికి చొప్ప తగిలి విరిగిపోయి తీగలు నేలకొరిగిపోయాయి. సుమారు మూడు గంటల సేపటి వరకు విరిగిన స్తంభం, నేలకొరిగిన తీగలు తొలగించకపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ట్రాక్టర్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న వెంటనే ట్రిప్ అయి విద్యుత్ ఆగిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది. రోడ్డుకు ఆనుకొని ఓ వైపు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, మరోవైపు తక్కువ ఎత్తులో స్తంభం వేసి లైను లాగడంతో ఇటు వెళ్ళే వాహనాలకు ఇబ్బందులు కలుగుతోంది.

కులగణన సర్వే జాగ్రత్తగా చేయాలి

కురిచేడు: కులగణన చేసేటప్పుడు ప్రతి కుటుంబం లోని వ్యక్తుల వివరాలు జాగ్రత్తగా నమోదు చేయాలని డీపీఓ జీవీ నారాయణరెడ్డి ఆదేశించారు. కురిచేడు 1 సచివాలయం పరిధిలో చేసిన కులగణనను సర్వేను శుక్రవారం పరిశీలించారు. ఎంపీడీఓ సీతారామయ్య, ఏఈఆర్డీ ఆర్‌వీ ఎస్. ప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

బేస్తవారిపేట: మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎస్సై బి. నరసింహారావు శుక్రవారం తనిఖీ చేశారు. అక్కపల్లె, గలిజేరుగుళ్ల, శింగరపల్లె, కోనపల్లె, పీవీ పురం, గంటాపురం, పిటికాయగుళ్లలోని పోలింగ్ కేంద్రాల్లోని వసతులను పరిశీలించారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారు. 75 సైకిళ్ళను నేడు పంపిణీ చేసినట్లు ఉపాధ్యాయుడు నాగమూర్తి తెలిపారు. మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ హమీద్, ఎంఈఓ మస్తాన్ నాయక్, ప్రకాశం గ్లోబల్ ఎన్ఆర్ఐ ఫోరం ఇంటర్నేషనల్ కన్వీనర్ గుళ్ళాపల్లి శ్రీనివాస్, ఎఫర్ట్ సంస్థ కన్వీనర్ జేవీ మోహన్ రావు, పీజీఎస్ఎఫ్ బాధ్యులు డాక్టర్ కొర్రపాటి సుధాకర్, ఉపాధ్యాయులు ఓవీ రవిశేఖర్‌రెడ్డి, జనార్దన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. రామానాయక్, కిరణ్ కుమార్, మీసేనాయక్, ఆవులయ్య పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ ఆసరా సంబరాలు

త్రిపురాంతకం: వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో యర్రగొండపాలెం వైఎస్సార్ సీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొంటున్నం టున్నారని మండల కన్వీనర్ ఎస్. పోలిరెడ్డి తెలిపారు. శనివారం త్రిపురాంతకం మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఆసరా సంబరాలు విజయవంతం చేయాలని ఏపీఎం కృపమ్మ తెలిపారు.

సమస్యలన్నీ పరిష్కరిస్తాం



ప్రజల సమస్యలు వింటున్న జేసీ గోపాలకృష్ణ

కురిచేడు: జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామని జిల్లా సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ తెలిపారు. స్థానిక గుంటక నాసరరెడ్డి కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక స్పందన కార్యక్రమంలో మాట్లాడారు. ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డిలు బొకేలతో స్వాగతం పలికారు. కార్యక్రమానికి ప్రజల నుంచి అధికారులకు 123 అర్జీలు వచ్చాయి. వాటిలో ఎక్కువ రెవెన్యూ శాఖకు సంబంధించినవి వచ్చినట్లు తెలిపారు. అధికారుల పరిధిలో లేని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. మండల స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలన్నింటినీ త్వరితగతిన పరిష్కరించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు పాల్గొని తమ సమస్యలను అధికారులకు విన్నవించారు. కనిగిరి ఆర్డీఓ పాలపర్తి జాన్ ఎర్విన్, డీపీఓ జీవీ నారాయణరెడ్డి, బీసీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కె. అర్జున్ నాయక్, పశు వైద్యశాఖ జాయింట్ డైరెక్టర్ కె. బేబిరాణి, డీఆర్‌డీఏ పీడీ వసుంధర, డ్వామా పీడీ శీనారెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ కె. కొండయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మర్దన్ అలీ, సర్వే ఏడీ డీవీఎస్ఎస్ కిశోర్‌బాబు, తహసీల్దార్ ఏవీ సుధాకర్, ఎంపీడీఓ సీతారామయ్య, ఈఓఆర్డీ ఆర్‌వీ ఎస్. ప్రసాదరావు, సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, సొసైటీ ప్రెసిడెంట్ పోతిరెడ్డి నాగిరెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వైద్యుని మృతికి ఎమ్మెల్యే సంతాపం



ఏసయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం రూరల్: మార్కాపురం మాజీ ఎంపీపీ లుంజల మాలకొండయ్య, మార్కాపురం మండల సోషల్ మీడియా కోకన్వీనర్ ఎల్.శేఖర్ తండ్రి డాక్టర్ లుంజల ఏసయ్య అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. కొండేపల్లిలో ఆయన భౌతికకాయాన్ని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కొండేపల్లి ఎంపీటీసీ కుందురు మల్లారెడ్డి, గాయం నాగేందర్‌రెడ్డి, శివారెడ్డి తదితరులు ఉన్నారు.

నులిపురుగుల నివారణతో సంపూర్ణ ఆరోగ్యం

బేస్తవారిపేట: నులిపురుగులను నివారించడంతో సంపూర్ణ ఆరోగ్యం, పోషకాహార లోపనివారణ చేయవచ్చని పీహెచ్‌సీ వైద్యాధికారులు మహబూబ్‌వలి, పృధ్వీరాజ్, రాహుల్ అన్నారు. శుక్రవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఆల్‌బెండజోల్ టాబ్లెట్లను పంపిణీ చేశారు. హెచ్ఎంలు, పీహెచ్‌సీ అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దర్శి (కురిచేడు): చందలూరు వైద్యాధికారి డాక్టర్ కిరణ్మయి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మాత్రలు అందించారు. డాక్టర్ సురేఖ, హెచ్ఈఓ శ్రీనివాసులు, ల్యాబ్‌టెక్నీషియన్ వసంతకుమార్, సుభాషిణి పాల్గొన్నారు.

తర్లుపాడు: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వైద్యసిబ్బంది చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పొదిలి రూరల్: ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుగుణకుమార్ అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పొదిలి: స్థానిక భవిత కేంద్రంలో సీఐ మల్లికార్జునరావు, కేజీబీవీలో నగర పంచాయతీ కమిషనర్ ఎల్.చంద్రశేఖరరెడ్డి ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. డాక్టర్ సుగుణ కుమార్ మాట్లాడుతూ 15,129 మంది పిల్లలకు మాత్రలను మింగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మారుతీరావు, ఏఎన్ఎం విజయ, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి అనూరాధ, ఐఈడీ ఉపాధ్యాయిణి షాహిదా పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: డిప్యూటీ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మావతి ఆధ్వర్యంలో జాగ్రత్తల గురించి వివరించారు. చింతల పాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సాయి ప్రశాంతి, ప్రభుత్వ వైద్యులు యాగ్నిక్, కొర్రప్రోలు వైద్యాధికారి శంకర్ రెడ్డి, చింతల సీహెచ్‌సీ ఎస్. సూర్యకుమారి, సూపర్‌వైజర్‌లు సత్యనారాయణ రెడ్డి, కె.పద్మావతి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: ప్రతి విద్యార్థి వ్యక్తి గత పరిశుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యంగా ఉంటారని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ స్వామి అన్నారు. ఎంపీడీవో విలియమ్స్, ఎంఈవో శామ్యూల్‌జాన్, డాక్టర్ స్వామి, సీహెచ్ఓ బాష, ప్రిన్స్‌పాల్ లిల్లీప్రకాశ్ వాణి, సీడీపీఓ శివలక్ష్మి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



చెక్కు అందజేస్తున్న జంకె

కొనకనమిట్ల: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి అందజేశారు. మండలంలోని నాగంపల్లి గ్రామానికి చెందిన ఎజ్రాకు మంజూరైన రూ.40 వేల చెక్కును జంకె అందజేశారు. సీఎం వైఎస్ జగన్‌కు రుణపడి ఉంటామని ఎజ్రా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మూడు గ్రామాల్లో కందుల కొనుగోలు కేంద్రాలు

కొనకనమిట్ల: మండలంలోని మూడు గ్రామాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వ్యవసాయాధికారి ప్రసన్న రంగలక్ష్మి తెలిపారు. శుక్రవారం మునగపాడు గ్రామంలో రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. వాగుమడుగు, నాగరాజుకుంట, చిన్నారికట్ల రైతు భరోసా కేంద్రాల వద్ద కందులు కొనుగోలు చేస్తారన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. మద్దతు ధర క్వింటా రూ.7,500గా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గింజలు ఆరబెట్టుకుని కేంద్రానికి తీసుకురావాలని, తేమ శాతం 12 ఉండాలని స్పష్టం చేశారు.

గోపాల్‌రెడ్డికి పరామర్శ

కొనకనమిట్ల: జిల్లా వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు దొంతిరెడ్డి గోపాల్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆయనను కొనకనమిట్ల మండల అధ్యక్షుడు నుసుం బాలచంద్రుడు శుక్రవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



పార్టీలో చేరిన గిరిజనులతో తాటిపర్తి చంద్రశేఖర్

జగనన్నతోనే గిరిజనుల అభ్యున్నతి

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే గిరిజనుల అభ్యున్నతి సాధ్యమైందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక తాటిపర్తి క్యాంప్ కార్యాలయంలో పుల్లలచెరువు మండలంలోని ఐటీవరానికి చెందిన పలువురు గిరిజనులు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి పార్టీ కండువలు కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆయన ఆహ్వానించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ గిరిజనులు పడుతున్న ఇబ్బందులను వైఎస్సార్ గుర్తించి ఆర్వోఎఫ్ఆర్ చట్టాన్ని అమలు పరిచారన్నారు. ఆయన తనయుడు జగనన్న ఒక అడుగు ముందుకు వేసి అర్హత ఉన్న ప్రతి కుటుంబానికీ అటవీ భూములకు పట్టాలు మంజూరు చేశారని చెప్పారు. అలాగే బ్యాంకుల్లో రుణ సదుపాయం, రైతు భరోసా పథకాన్ని వర్తింపజేశారన్నారు. గిరిజనులతోపాటు అన్ని వర్గాలకు చెందిన పేద కుటుంబాలకు నవరత్నాల పథకాలను అమలు చేసి దేశంలోనే అగ్రగామిగా నిలిచిన జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే గిరిజనులకు మేలు జరుగుతుందని, 5 సంవత్సరాల ఆయన పాలనలో తామంతా సుఖ సంతోషాలతో ఉండటం వల్లనే తాము వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరామని ఐ.టీవరానికి చెందిన గిరిజనులు ముడావత్ వస్తం నాయక్, ఏడుకొండలు నాయక్, లక్ష్మా నాయక్, రమావత్ రాంబాబు నాయక్, లక్ష్మణ నాయక్, సక్రూనాయక్ తెలిపారు. ఎంపీపీ కందుల వెంకటయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బోగోలు వెంకట సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ వాగ్యానాయక్, మాజీ ఎంపీపీ మంద లాజర్, సర్పంచ్ కోటేశ్వరరావు నాయక్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, రోశిరెడ్డి, గడ్డం సుబ్బయ్య, వెంకటరెడ్డి, కోటిరెడ్డి, సత్తిరెడ్డి పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

యర్రగొండపాలెం: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ రూ 3.70 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన షేక్.మస్తాన్‌వలికి రూ 2.70లక్షలు, గజవల్లి లక్ష్మీకుమారికి రూ. 1లక్ష చెక్కులను వారి గృహాల వద్దకు వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాష, సర్పంచ్ ఆర్.అరుణాబాయి పాల్గొన్నారు.

సీపీఎం నేత పుల్లయ్యకు ఘన నివాళి

మార్కాపురం: సీపీఎం నాయకుడు ఏనుగుల పుల్లయ్య కార్మిక, కర్షక పేదల పక్షపాతి అని విశ్రాంత పోస్టుమాస్టర్ షేక్ సుబానీ అన్నారు. శుక్రవారం సీపీఎం నేత ఏనుగుల పుల్లయ్య 15వ వర్ధంతి సందర్భంగా కోర్టు సెంటరులోని పోస్టాఫీసు వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సోమయ్య, ఎన్‌వీ రమణ, జీవీ నారాయణరెడ్డి, బాలనాగయ్య, సుదర్శన్, డీకేఎం రఫీ, ఏనుగుల సురేష్, రవికుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలి

ముండ్లమూరు: పంచాయతీల్లో అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఒంగోలు డీఎల్‌పీఓ ఆర్. పద్మ అన్నారు. మండలంలోని పులిపాడు, పెద ఉల్లగల్లు, బృందావనం తండా గ్రామాల్లో శుక్రవారం ఆమె పర్యటించారు. సైడు కాల్వల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు నివారణ మాత్రలను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు పులి శ్రీనివాస రెడ్డి, జనమాల నాగేంద్రం, జానావత్ చిన్న నాయక్, పంచాయతీ కార్యదర్శులు బి. శ్రీనివాస రావు, రాజరాజేశ్వరి, అనిల్, వలంటీర్లు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ

పెద్దారవీడు: స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ పద్మావతి ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. గర్భిణులను గుర్తించి ఆర్‌సీహెచ్ రికార్డుల్లో పేర్లు నమోదు చేయాలన్నారు. డాక్టర్లు రవి, హరినాథ్, హెల్త్ సూపర్‌వైజర్ సుభాని, కనకదుర్గాంబ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

వైవీకి శుభాకాంక్షలు



వైవీ సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న గోవింద్ రెడ్డి

పుల్లలచెరువు: ఒంగోలు మాజీ ఎంపీ, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక చేయడంతో శుక్రవారం పుల్లల చెరువుకు చెందిన రాష్ట్ర ఓసీ యూత్ అధ్యక్షుడు గోవింద్‌రెడ్డి, సుబ్బారెడ్డిని తాడేపల్లి నివాసంలో సన్మానించారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

మార్కాపురం/కొనకనమిట్ల: మార్కాపురం పట్టణంలోని 20 పోలింగ్ స్టేషన్లను శుక్రవారం సీఐ ఆవుల వెంకటేశ్వర్లు పట్టణ ఎస్సై అబ్దుల్ రెహమాన్ పరిశీలించారు. తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాల్లోని ఆయా పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్లు, ఎస్సైలు సందర్శిస్తున్నారు. కొనకనమిట్ల మండలం వింజవర్తిపాడు, గొట్లగట్టు, నాయుడుపేట గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను ఎస్సై మాధవరావు పరిశీలించారు. మౌలిక వసతులపై వీఆర్‌ఓలతో చర్చించారు.

విద్యుత్ విజిలెన్స్ దాడులు

దర్శి (కురిచేడు): దర్శి సబ్‌స్టేషను పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ విజిలెన్స్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించినట్లు దర్శి డివిజన్ విద్యుత్ శాఖ ఈఈ ఎస్ ఏ. కరీం తెలిపారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరుగుతున్నట్లు తెలిస్తే 8331029980 నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు. విద్యుత్ విజిలెన్స్ ఈఈ టి. శ్రీనివాసులు, దర్శి ఏడీఈ కె. పిచ్చయ్య, పొదిలి ఏడీఈ కె. శ్రీనివాసులు, చీమకుర్తి ఏడీఈ డి. వి కృష్ణారెడ్డి, దర్శి టౌన్ ఏఈ బి. వేణుగోపాల్ పాల్గొన్నారు.

పరీక్షల మెటీరియల్ పంపిణీ

దర్శి (కురిచేడు): స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పది, ఇంటర్ చదువుతున్న 52 మంది విద్యార్థులకు మెటీరియల్‌ను కంచర్ల బుజ్జి శుక్రవారం ప్రిన్సిపాల్ వై. అరుణ అందజేశారు. దర్శికి చెందిన కంచర్ల బుజ్జి కెనడాలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్‌గా స్థిరపడ్డారు. ప్యాడ్‌లు, జామెంట్రీ బాక్సులు, పెన్నులను అందజేశారు. ప్రిన్సిపాల్ వై. అరుణ, టి. హేమలత, కె. కరుణమ్మ, యంవీ శ్రీదేవి, షేక్ మస్తాన్‌బి, ఐ. ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి తాటిపర్తి పరామర్శ



మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న తాటిపర్తి

యర్రగొండపాలెం: దారుణ హత్యకు గురైన వృద్ధురాలు తుమాటి చెన్నమ్మ కుటుంబాన్ని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ శుక్రవారం పరామర్శించారు. రెండు రోజుల క్రితం చెన్నమ్మను గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లతో కొట్టి హత్య చేసిన విషయం తెలిసిందే. పోస్టుమార్టం అనంతరం ఖనన సంస్కరణల కోసం ఏర్పాటు చేస్తున్న విషయం తెలుసుకున్న ఆయన అక్కడికి వెళ్లి ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. హంతకులను గుర్తించి, కఠిన శిక్ష పడేలా పోలీసులు చర్యలు తీసుకునేందుకు సహకరిస్తానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, ఎస్.వెంకటరెడ్డి ఉన్నారు.

రూ. 10 లక్షలతో రోడ్డు అభివృద్ధి పనులు

తాళ్లూరు (ముండ్లమూరు): మండల కేంద్రమైన తాళ్లూరు నుంచి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గుండి గంగాభవాని ఆలయం రోడ్డులో వీరన్నవాగు వరకు పది లక్షల ఎంపీ నిధులతో రోడ్డు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. వైస్ ఎంపీపీ ఎడమకంటి వెంకటేశ్వరరెడ్డి శుక్రవారం పర్యవేక్షించారు.

నేడు సచివాలయాలు ప్రారంభం

తర్లుపాడు: మండలంలోని మీర్జపేట, తర్లుపాడులో నూతనంగా నిర్మించిన సచివాలయాలు, ఆర్‌బీకేలు, హెల్త్ సెంటర్, సీసీ రోడ్లు, ఆర్ఓ ప్లాంట్‌ను ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు ఎంపీపీ భూలక్ష్మీ రామసుబ్బారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు మురారి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రటనలో తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

గిట్టుబాటు ధర కల్పించాలి

గిద్దలూరు రూరల్: ఉద్యానవన పంట రైతులకు వారు పండించే పంటలకు గిట్టుబాటు ధర పొందే అవకాశాలు కల్పించాలని ఉద్యానవన శాఖ జిల్లా అధికారి గోపిచంద్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. డిజిటల్ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ కమలాకర్,గిద్దలూరుఉద్యానవనశాఖాధికారివిష్ణుప్రియ,ఏఓ విజయ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ముండ్లమూరు: మండలంలోని పెద ఉల్లగల్లు వద్ద శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. దర్శి మండల కట్టుబడివారిపాలేనికి చెందిన సంగటి వెంకట బ్రహ్మయ్య గుంటూరులో మిర్చి యార్డులో పని చేస్తూ ఉంటాడు. శుక్రవారం స్వగ్రామం నుంచి ద్విచక్ర వాహనంపై గుంటూరుకు బయలుదేరాడు. మార్గ మధ్యంలో దర్శి - అద్దంకి ప్రధాన రహదారిలో ఎదురుగా వస్తున్న మరొక ద్విచక్ర వాహనం ఎదురుగా ఢీకొనడంతో సంగటి వెంకట బ్రహ్మయ్యకి, మరొకరికి గాయాలయ్యాయి.

సమస్యలు పరిష్కరించండి

పొదిలి: నగర పంచాయతీ పరిధిలోని మాదాల వారిపాలెం సచివాలయాన్ని తహసీల్దార్ మహమ్మద్ జియా శుక్రవారం పరిశీలించారు. ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఉద్యోగులకు సూచించారు. అనంతరం పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట వీఆర్‌ఓలు కె.సుబ్బారావు, వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్ తదితరులు ఉన్నారు.

జగనన్న సురక్షతో ఆరోగ్యం

ముండ్లమూరు: పేదల ఆరోగ్యానికి భరోసా జగనన్న ఆరోగ్య సురక్ష అని వైస్ ఎంపీపీ బంకా రమణమ్మ నాగిరెడ్డి తెలిపారు. నాయుడుపాలెంలో శుక్రవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ గొర్రె శ్రీదేవిరాముడు, మారెళ్ల వైద్యాధికారి సీహెచ్ ప్రవీణ్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి సురేష్‌రెడ్డి, హెచ్ఈ కేపీరాజు, హెల్త్ సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలు

తాళ్లూరు (ముండ్లమూరు): వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న అన్ని రకాల పథకాలు రైతులకు సకాలంలో అందించేందుకు గ్రామ వ్యవసాయ సహాయకులు అందుబాటులో ఉండాలని వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో నిర్వహించారు. ప్రకృతి సాగు ఇన్‌చార్జ్ నరసింహులు, అడ్వయిజరీ బోర్డు సభ్యులు, వీఏఏలు పాల్గొన్నారు.